పార్టీలకు అతీతంగా సంక్షేమం

పెనుగొండ: కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా సంక్షేమాన్ని అర్హులకు అందించడానికి వలంటీర్ల ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శకంగా అందిస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం ఆచంట నియోజకవర్గం ఆచంట వేమవరంలో గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొని ప్రజలకు అందిన సంక్షేమాన్ని వివరించారు. చేనేతలకు సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. పారదర్శకంగా పాలన సాగించడం వల్లే నేడు ధైర్యంగా ప్రతీ గడపగడపకూ ధైర్యంగా వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తున్నామన్నారు. చరిత్రలోనే తొలిసారిగా అందించిన సంక్షేమాన్ని గడపగడపకు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించిన ఏకైక సీఎం జగన్ ఒక్కరే అన్నారు. టీడీపీ పాలనలో ఐదుగురు సిబ్బందితోనే పంచాయతీల్లో పాలన సాగిస్తే, నేడు ప్రతీ 50 ఇళ్లకు వలంటీర్లు నియమించడమే కాకుండా, సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పాలనను ప్రజల ముంగిటకు తెచ్చి గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యాన్ని అందించారన్నారు. పాలనను ప్రజల ముంగిటకు తీసుకు వస్తే ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయన్నారు. ప్రజలందరూ


ఆచంట వేమవరంలో గడపగడపకూ మన ప్రభుత్వంలో సంక్షేమాన్ని వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

సీఎం జగన్‌కు అండగా నిలిచి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, ఆచంట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, ఆచంట వేమవరం సర్పంచ్ జక్కంశెట్టి చంటి, సొసైటీ అధ్యక్షుడు వీరా వీరభద్రం, వీవర్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అందే నాగ బసవన్న, ఉప సర్పంచ్ కొండేటి సురేష్ బాబు, పార్టీ నాయకులు మొల్లేటి రామకృష్ణ, మేడిచర్ల పండు, పోశెట్టి లీలా సుబ్బారావు, కొవ్వుల సురేష్, కట్టా సత్యవతి, వైట్ల రాంబాబు, కొడమంచిలి రాజు, రుద్రాక్షల సత్యనారాయణ, గెద్దాడ వరలక్ష్మి, చదలవాడ సామ్యూల్, సదమల్ల తాతాబ్బాయి, బళ్లారి సాగేశ్వరరావు, వేమవరపు గంగులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్షీరారామలింగేశ్వరుని ఆలయంలో లక్ష్మీ గణపతిహోమం


లక్ష్మీ గణపతి హోమంలో పాల్గొన్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ప్రతీ నెల సంకట హర చతుర్థి సందర్భంగా ఆలయంలో నిర్వహించే లక్ష్మీ గణపతి హోమం మంగళవారం అత్యంత వైభవంగా జరిపించారు. భమిడపాటి వెంకన్న బ్రహ్మత్వంలో నిర్వహించిన ఈ హోమంలో వైఎస్సార్ సీపీ గుణ్ణం నాగబాబు దంపతులతో పాటు సుమారు 14 మంది దంపతులు పాల్గొన్నారు. హోమం అనంతరం భక్తులకు స్వామివారి శేషవస్త్రం, మహిళలకు రవికలు, ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఈఓ యళ్ల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు వద్దిపర్రులో గడపగడపకు మన ప్రభుత్వం

పోడూరు: మండలంలోని వద్దిపర్రు గ్రామంలో బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి జెడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన క్యాంపు కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటికీ పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారు. కార్యక్రమంలో పార్టీశ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

పోడూరు: యూటీఎఫ్ పోడూరు మండలశాఖ కార్యవర్గ సమావేశం మంగళవారం జిన్నూరు జెడ్పీ హైస్కూలులో నిర్వహించారు. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దాసరి క్షేమమూర్తి, ప్రధాన కార్యదర్శిగా కేతా నాగరాజు, గౌరవాధ్యక్షుడిగా తాళాబత్తుల వెంకటేశ్వరరావు, సహాధ్యక్షుడిగా చెల్లబోయిన త్రినాథ్, మహిళా విభాగం సహాధ్యక్షురాలిగా కాటం శిరీష, కోశాధికారిగా కె.దుర్గాప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకేవీ రామభద్రం, జిల్లా కార్యదర్శులు పి.క్రాంతి కుమార్, సీహెచ్.పట్టాభిరామయ్య తదితరులు అభినందించారు.

జాన్సన్ నియామకం అభినందనీయం


జాన్సన్‌కు అభినందనలు తెలుపుతున్న పెనుగొండ వైఎస్సార్ సీపీ నాయకులు

పెనుగొండ: వైఎస్సార్ సీపీ క్రిస్టియన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా పాస్టర్ మేడిద జాన్సన్‌ను నియమించినందుకు పెనుగొండ వైఎస్సార్ సీపీ నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం భీమవరంలో జాన్సన్‌ను కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో యువజన విభాగం జిల్లా కార్యదర్శి కొనుకు శ్రీనివాసరావు(జెంట్రీ), ఉన్నమట్ల మునిబాబు, యాదాల రవిచంద్రలు పాల్గొన్నారు.

చురుగ్గా సీసీ రోడ్డు నిర్మాణ పనులు


చురుగ్గా సాగుతున్న రహదారి పనులు

మొగల్తూరు: మండలంలోని మోడి గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. గ్రామంలోని ప్రధాన రహదారి నుంచి గ్రామ సచివాలయానికి వెళ్లేందుకు రహదారి అధ్వానంగా ఉన్న విషయాన్ని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమలో పర్యటించిన సందర్భంగా చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన రూ. 20 లక్షలు మంజూరు చేయడంతో సీసీ రోడ్డు పనులు వేగవంతంగా చేపట్టారు.

ఘనంగా గరగాలమ్మ జాతర

పెనుగొండ: సిద్ధాంతంలో గరగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభించారు. మంగళవారం శెట్టి బలిజ సంఘాలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ దేవతలు సోమాలమ్మ అమ్మవారికి, పోతురాజు స్వామికి, మావుళ్లమ్మ అమ్మవారికి, వీరభద్ర స్వామికి నైవేథ్యాలు సమర్పించి గరగ నృత్యాలు నిర్వహించారు. ఈ నెల 15 వరకూ అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

పండుగను కుటుంబ సభ్యులతో జరుపుకోవాలి


జూదక్రీడలపై అవగాహనా ర్యాలీలో పాల్గొన్న కమిషనర్ ప్రమోద్‌కుమార్, ఎస్సై శ్రీనివాస్


పెనుమదంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఎస్.హనుమంతరావు

పాలకొల్లు సెంట్రల్: సంక్రాంతి పండుగలో కుటుంబ సభ్యులతో సరదాగా ఆనందంగా గడపాలని మునిసిపల్ కమిషనర్ నెల్లుట్ల ప్రమోద్‌కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలో కోడిపందేలు, జూద క్రీడలకు వ్యతిరేకంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ జూద క్రీడలకు దూరంగా ఉండాలని సూచించారు. జూద క్రీడల్లో పాల్గొని కేసుల్లో ఇరుక్కుని పండుగ పూట కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. పట్టణ ఎస్సై బాదం శ్రీనివాసరావు మాట్లాడుతూ కోడి పందేలు, పేకాట, గుండాట వంటి క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సాంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై ఏసుబాబు, సచివాలయ ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పెనుమదంలో..

పోడూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామంలో ఎవరైనా కోడిపందేలు, గుండాట, జూదం ఆడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి ఎస్.హనుమంతరావు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోడిపందేలు, గుండాట, జూదం ఆడడం నేరమని గ్రామంలో పలుచోట్ల పర్యటించి బ్యానర్లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. కోడి పందేలు, గుండాటకు స్థలాలు అద్దెకు ఇవ్వడం కూడా నేరమని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ తానేటి బాబూరావు, సొసైటీ చైర్మన్ కొప్రపాటి వీరాస్వామి, ఉప సర్పంచ్ పితాని చిన్న, వీఆర్‌ఓ మెహర్ పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు నిర్వహించినా, కోడి కత్తులు కట్టినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎం.వీరబాబు హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో కోడి పందేలు నిర్వహించిన వారిపైనా, కోడి కత్తులు కట్టిన వారిని బైండోవర్ చేశామన్నారు. మండలంలో కోడి పందేలు నిర్వహించే గ్రామాల్లో నిఘా పెట్టామని, దీంతో పాటు వలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల నుంచి కూడా సమాచారం సేకరిస్తున్నామన్నారు. అనుమతి లేకుండా బరులు ఏర్పాటు చేసి కోడి పందేలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేత

యలమంచిలి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ చదువుతున్న మెరిట్ విద్యార్థులకు వారి చదువు పూర్తయ్యేంత వరకు ఏడాదికి రూ.25 వేలు ఇవ్వడానికి ఎన్‌ఆర్‌ఐ తాళ్లూరి సీతాదేవి ముందుకువచ్చారు. తన తండ్రి పేరిట తాళ్లూరి వెంకటనారాయణ ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్ పేరిట ఈ నగదు అందజేయనున్నారు. ఈ విధంగా గతేడాది యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపీసీలో ప్రథమ స్థానం పొంది బీఫార్మసి చదువుతున్న తిరుమాని బిందుమాలినికి, ఎంపీసీలో ప్రథమ స్థానం సాధించి ఇంజినీరింగ్ చదువుతున్న బర్రె ప్రమీలకు మంగళవారం కళాశాలలో ఎంపీపీ రావూరి వెంకటరమణ చేతుల మీదుగా స్కాలర్‌షిప్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీతాదేవి బంధువు, మాజీ సర్పంచ్ తాళ్లూరి సూర్యప్రసాద్ మాట్లాడుతూ స్కాలర్‌షిప్ పొందిన విద్యార్థులు ప్రతి ఏడాది 60 శాతం మార్కులు పైబడి అన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణులైనంత


ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ అందిస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ

కాలం వారికి ఈ నగదు అందజేస్తానని సీతాదేవి తెలిపారన్నారు. కార్యక్రమంలో తమ్మినీడి శ్రీనివాస చక్రవర్తి, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ ప్రిన్సిపల్ ఐ నాగజ్యోతి, హైస్కూల్ హెచ్‌ఎం చింతా చిట్టిబాబు, లెక్చరర్స్ వి లక్ష్మణకుమార్, జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ గాదె విశ్వం సేవలు ఆదర్శనీయం

పోడూరు: పాస్టర్ గాదె విశ్వం దైవసేవకునిగా అందించిన సేవలు ఎంతో ఆదర్శనీయమని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. కవిటం అంతియోక్ చర్చి పాస్టర్ గాదె విశ్వం ఇటీవల మృతి చెందారు. చర్చిలో మంగళవారం ఆయన ఆదరణ కూడికను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు ముఖ్యఅతిథిగా హాజరై పాస్టర్ విశ్వం చిత్ర పటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన సేవలను కొనియాడారు. ఆదరణ కూడిక సందర్భంగా విశ్వం కుటుంబసభ్యులు పాస్టర్లకు నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ జీవీవీ సుబ్బారావు, నాళం గుప్తా, గ్రంధి రమేష్, కటకం శేఖర్‌బాబు, సుధీర్ పాల్ పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి పనుల ప్రారంభం

పెనుగొండ: గడపగడపకు మన ప్రభుత్వంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఇచ్చిన హామీ మేరకు కొడమంచిలిలో ఇంటింటికీ కుళాయి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆచట మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం తెలిపారు. మంగళవారం కుళాయి కనెక్షను నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కొడమంచిలి అభివృద్ధికి మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కుసుమే నారాయణ మూర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు యల్లమెల్లి రాజేష్, బొరుసు రాంబాబు, జంగా పండు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మొగల్తూరు: తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ ఉద్యోగులు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి అనంతరం తహసీల్దార్ జి.అనిత కుమారికి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యదర్శి జి.పెద్దింట్లమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు అందించాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని, మెనూ చార్జీలు పెంచి గ్యాస్ సిలెండర్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. యడ్ల చిట్టిబాబు, ఎ.సీతారత్నం, టీఎస్‌వీ శేషుకుమారి, పి.లక్ష్మీ కుమారి పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులు మందులు వాడాలి


ఇంటింటికీ తిరిగి నమూనాలు సేకరణ పరిశీలిస్తున్న జిల్లా క్షయ నివారణ అధికారి డా.భానునాయక్

పాలకొల్లు అర్బన్: మందులు సక్రమంగా వాడి, పౌష్టికాహారం తీసుకుంటే క్షయ వ్యాధి త్వరగా నివారించవచ్చని జిల్లా క్షయ నివారణాధికారి డా.భానునాయక్ అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాపవరం, వాలమర్రు గ్రామాల్లో మంగళవారం ఇంటింటికీ తిరిగి క్షయ వ్యాధికి సంబంధించి అనుమానితుల నుంచి కఫం సేకరించి పరీక్షలకు పంపించారు. ఈ సందర్భంగా డా. భానునాయక్ మాట్లాడుతూ రెండు వారాలకు సంబంధించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, సన్నబడడం తదితర లక్షణాలు ఉంటే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కఫం పరీక్ష చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా దగ్గు, తుంపరులు, గాలి ద్వారా ఒకరి నుంచి మరోకరికి సోకుతుందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు దగ్గినా, తుమ్మినా ఆరోగ్యవంతులు దూరంగా ఉండాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డా.విష్ణుష్, రంగరాయ మెడికల్ కళాశాల (కాకినాడ) అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.నీహారిక, మెడికల్ ఆఫీసర్ డా. అడ్డాల ప్రతాప్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ ఉదయ్‌చందర్, ఎస్‌టీఎస్ సత్తిబాబు, జిల్లా కోఆర్డినేటర్ విద్యాప్రసాద్, ఫార్మాసిస్ట్ పీవీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌ను సద్వినియోగం చేసుకోవాలి


ఆగర్తిపాలెంలో ఫ్యామిలీ ఫిజీషియన్‌లో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ ఎం.నవ్యజీవన్

పాలకొల్లు అర్బన్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని రోగులు, దీర్ఘకాలిక రోగులు సద్వినియోగం చేసుకోవాలని లంకలకోడేరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.నవ్యజీవన్ కోరారు. మండలంలోని ఆగర్తిపాలెంలో మంగళవారం డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రత్యేక వైద్య శిబిరంలో భాగంగా ఆమె రోగులను పరీక్షించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రోగులు చిన్న,చిన్న అనారోగ్య సమస్యలకు ప్రైవేటు వైద్యులను ఆశ్రయించకుండా ప్రభుత్వ వైద్యులను రోగుల ఇళ్లకు పంపించి వైద్య సేవలందిస్తున్నట్లు డాక్టర్ నవ్యజీవన్ వివరించారు. రోగులకు 67 రకాలు మందులతో పాటు 14 రకాల పరీక్షలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడూరి శేషవేణి, సచివాలయ కార్యదర్శి కోట బుల్లిరాజు, ఆరోగ్య విస్తరణాధికారి కె.ప్రభాకరరావు, సూపర్‌వైజర్ వై.నారాయణమూర్తి, ఎంఎల్‌హెచ్‌పీ దేవి పాల్గొన్నారు.

నవజాత శిశువులకు నియోనిటల్ అంబులెన్స్ సేవలు


పెనుగొండలో నియోనిటల్ అంబులెన్స్ పై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

పెనుగొండ: నవజాత శిశువులకు సేవలు అందించడానికి నియోనిటల్ అంబులెన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని 108 జిల్లా మేనేజరు గణేష్ అన్నారు. మంగళవారం పెనుగొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందుబాటులో ఉండే విధంగా నూతనంగా ప్రారంభించిన నియోనిటల్ అంబులెన్స్ సేవలపై అవగాహన కల్పించారు. శిశువుల సంజీవనిగా పిలిచే అంబులెన్స్‌లో అధునాతన పరికరాలైన ఇంక్యుబేటర్, వెంటి లేటర్, మోనిటర్, సిరంజీ, ఆక్సిజన్ సదుపాయాలు ఉంటాయని తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి 28 రోజుల బిడ్డవరకూ సురక్షితమైన సేవలు అందించవచ్చునన్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ మౌనిక, డాక్టర్ మేరీ స్టార్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ రాజు, ఈఎంటీ రాధిక, రామారావు తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ క్రికెట్ పోటీలకు 20 జట్లు

ఆకివీడు: క్రికెట్ పోటీలతో యువతలో నూతనోత్సాహం వెల్లివిరుస్తోందని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి రాంబాబు, సంక్రాంతి క్రీడా పోటీల నిర్వాహక కమిటీ కన్వీనర్ డోకల రవి తేజ చెప్పారు. మండలంలోని దుంపగడప గ్రామంలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రెండవ రోజు మంగళవారం జరిగిన క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఉండి, భీమవరం, కై కలూరు నియోజకవర్గాల స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లుచెప్పారు. నాలుగు రోజుల పాటు జరిగే పోటీల్లో 20 టీములు పాల్గొంటున్నాయని చెప్పారు. రెండో రోజు పోటీల్లో మాదివాడ-ఆక్వా బీ టీమ్, సాయి సాలిపేట-ఆలపాడు, గురవాయిపాలెం-అఖిల్ టీములు తలపడ్డాయి.

సీజ్ చేసిన నేడు వాహనాలకు వేలం

తణుకు: తణుకు పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో పలు ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన మోటారు సైకిళ్లకు బుధవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సీఐ ముత్యాల సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 11న ఉదయం 10 గంటలకు పట్టణ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఈ వేలం నిర్వహిస్తామని చెప్పారు. ఆసక్తి కలిగిన వారు రూ. 5వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సీఐ సూచించారు.

రహదారి భద్రతపై అవగాహన

పాలకొల్లు సెంట్రల్: ట్రాఫిక్ సిగ్నల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక జీవీఎస్‌వీఆర్‌ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో రహదారి భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రటరీ అనిత మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఫోన్‌లు మాట్లాడకూడదన్నారు. చిన్నారులు రోడ్లు దాటేప్పుడు జాగ్రత్తలు పాటించాలని, ఫుట్‌పాత్‌లపైనే నడవాలని సూచించారు.


రహదారి భద్రతపై అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి


కల్నల్ డీఎస్ రాజు పాలిటెక్నిక్ లో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం


డీఎన్నార్ కళాశాలలో బోగి మంటలు వెలిగిస్తున్న దృశ్యం


పెనుగొండ ఎస్వీకేపీ కళాశాలలో భోగిమంటలు


బహుమతుల అందిస్తున్న ఆచంట పొర ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎం.త్రిమూర్తులు

పోడూరు: సంక్రాంతి పండుగ తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని కల్నల్ డీఎస్ రాజు పాలిటెక్నిక్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ బీవీఎస్ సూర్యనారాయణరాజు అన్నారు. స్థానిక కల్నల్ డీఎస్‌రాజు పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల విద్యార్థినులతో పాటు స్థానిక జెడ్పీహైస్కూలు విద్యార్థినులు పోటీలో పాల్గొని రంగురంగుల ముగ్గులు, రంగవల్లులతో అలరించారు. విజేతలకు అధ్యక్షులు సూర్యనారాయణరాజు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణరాజు మాట్లాడుతూ చదువుతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చనీ, విద్యార్థులంతా శ్రద్ధగా చదివి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్రరాజు, ఈసీ మెంబర్ పి.వెంకటేశ్వరరాజు, ప్రిన్సిపాల్ డీపీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

పెనుగొండ: పెనుగొండ మంగళవారం సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా గడిపారు. ఎస్వీకేపీ అండ్ పితాని వెంకన్న జూనియర్ కళాశాల, ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల, చైతన్య టెక్నో పాఠశాల, భాష్యం పాఠశాలల్లో విద్యార్థులు సంక్రాంతి సంబరాలను హోరెత్తించారు. చిన్నారులు గొబ్బెమ్మలు, హరిదాసు, కుమ్మర దాసు, బోగి మంటలు, రంగురంగుల ముగ్గులతో సందడి చేశారు.

డీఎన్నార్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగవల్లులు, సంక్రాంతి సంస్కృతిని తెలిపే వివిధ వేషధారణలు, విద్యార్థులు తయారు చేసిన పిండి వంటలు ప్రదర్శనగా పెట్టారు. అనంతరం బోగి మంటలు, కోలాటం ప్రదర్శన, విద్యార్థినులు సాంప్రదాయ వస్త్రధారణలతో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినుల సంఘ అధ్యక్షురాలు నాగలక్ష్మి, అడబాల వాణిశ్రీ, వారిజాలిల్లీ, యూత్ హాస్టల్స్ నిర్వాహకులు కారుమూరి సూర్యనారాయణమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, అధ్యాపకులు జాన్‌రాజు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ముగ్గుల పోటీలు

పెనుగొండ: సంక్రాంతి సందర్భంగా ఆచంటలో వారు పొర ప్రాథమిక పాఠశాలలో పెరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు పెనుమంచిలికి చెందిన పెచ్చెట్టి మురళీకుమార్ సహకారంతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.త్రిమూర్తులు, సీఆర్‌పీ బండి వెంకట రమణ, సీహెచ్ విజయవేణి తదితరులు పాల్గొన్నారు.